ప్రతిభ గ్రూప్స్ ప్రత్యేకం

# దేశంలో ప్రధాన ఆహార పంట ఏది..?

## భారత ఆర్థిక వ్యవస్థ

**1.** కిందివాటిలో స్వాతంత్ర్యం పొందే నాటికి భారత వ్యవసాయ రంగంలో ప్రధానంగా కనిపించిన లక్షణం ఏది?
1) ప్రతి హెక్టారుకు తక్కువ ఉత్పాదకత
2) పురాతన పరికరాల వాడకం
3) కమతాల విభజన
4) పైవన్నీ

**2.** వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెంచడానికి అవసరమైంది?
1) రుణాలపై వడ్డీలు తగ్గించడం
2) ఉత్పత్తి సుంకాలు విధించడం
3) మంచి ఉత్పాదకాలు (Inputs) అందించడం
4) పారిశ్రామిక రంగ విస్తరణ తగ్గించడం

**3.** వ్యవసాయ రంగంలో తక్కువ ఉత్పాదకతకు కారణం కానిది?
1) లోపభూయిష్టమైన భూస్వామ్య వ్యవస్థ
2) పెద్ద కమతాలు
3) సరైన నీటిపారుదల సౌకర్యాలు లేకపోవడం
4) సరైన ఉత్పాదకాలు (Inputs) అందించలేకపోవడం

**4.** కిందివాటిలో ఆహారేతర పంటల కింద సాగవుతున్న అధిక పంట ఏది?
1) జనుము 2) నూనెగింజలు 3) పత్తి 4) చెరకు

**5.** భారతదేశంలో అధిక భూభాగంలో సాగవుతున్న పంట ఏది?
1) వరి 2) గోధుమ 3) చెరకు 4) నూనెగింజలు

**6.** కిందివాటిలో తప్పుగా జతపరచింది.
1) EPZ - ఎగుమతి ప్రోత్సాహకం
2) EXIT POLICY - ఎగుమతుల నియంత్రణ
3) TRIPS - మేథో సంపత్తి హక్కులు
4) EXIM SCRIPS - ఎగుమతుల సబ్సిడీ

**7.** భారతదేశంలో జనుము అధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
1) పంజాబ్ 2) బిహార్
3) పశ్చిమ్ బంగ 4) ఆంధ్రప్రదేశ్

**8.** భారతదేశంలో ప్రధాన ఆహార పంట ఏది?
1) గోధుమ 2) జొన్న
3) మొక్కజొన్న 4) వరి

**9.** స్వాతంత్ర్యానంతరం భారతదేశం కింది ఏ పంటలో అధికోత్పత్తి సాధిస్తోంది?
1) వరి 2) గోధుమ 3) పత్తి 4) జనుము

**10.** భారతదేశంలో దీర్ఘకాలిక కోశవిధానాన్ని ప్రారంభించిన సంవత్సరం?
1) 1982 2) 1983 3) 1984 4) 1985

**11.** కిందివాటిలో వ్యవసాయాభివృద్ధికి తోడ్పడేవి?
1) మధ్యవర్తుల తొలగింపు
2) కౌలు సంస్కరణలు
3) కమతాల సమీకరణ 4) పైవన్నీ

**12.** 1950-51 లో జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటా ఎంత?
1) 51.3% 2) 54% 3) 55% 4) 49%

**13.** కిందివాటిలో వస్త్ర పరిశ్రమ కేంద్రీకృతమైన ప్రధాన నగరాలు ఏవి?
1) దిల్లీ, కాన్పూర్
2) ముంబయి, అహ్మదాబాద్
3) కోయంబత్తూర్, బెంగళూరు 4) కోల్‌కతా, చెన్నై

**14.** భారతదేశంలో వినియోగిస్తున్న రసాయనిక ఎరువుల్లో ప్రధానమైంది?
1) నత్రజని 2) పొటాష్
3) ఫాస్ఫరస్ 4) అమ్మోనియా

**15.** చిన్నతరహా పరిశ్రమల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో కిందివాటిలో సరికానిది ఏది?
1) చిన్న పరిశ్రమల కోసం పారిశ్రామికవాడలు ఏర్పాటు చేయడం
2) కొన్ని వస్తువుల ఉత్పత్తిని చిన్న పరిశ్రమలకు కేటాయించడం
3) ఆర్‌బీఐ పరపతి గ్యారంటీ విధానం
4) EXIM బ్యాంకు ఏర్పాటు చేయడం

**16.** యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1963 2) 1964 3) 1965 4) 1966

**17.** ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణకు నిర్దేశించిన సంస్థ ఏది?
1) IFCI 2) IDBI 3) IRBI 4) ICICI

★ డాక్టర్ ఆర్.కె. హజారి కమిటీ కిందివాటిలో దేనికి సంబంధించింది? **జవాబు: 3**
1) వ్యవసాయ సంస్కరణలు 2) వ్యయ సంస్కరణలు
3) పారిశ్రామిక లైసెన్స్ విధాన సమీక్ష 4) పన్ను సంస్కరణలు

★ తూర్పు యూరప్ దేశాల నుంచి భారతదేశానికి అందే సహాయం (aid) కింది ఏ రూపంలో లభిస్తుంది? **జవాబు: 4**
1) ప్రభుత్వరంగంలో పెట్టుబడి 2) ప్రయివేట్ పరిశ్రమలకు రుణాలు
3) ప్రభుత్వ పరిశ్రమలకు రుణాలు 4) వ్యాపారం ద్వారా సహాయం

★ హరిత విప్లవానికి ప్రధానంగా దోహదం చేసింది? **జవాబు: 2**
1) ఎరువులు 2) అధికోత్పత్తి వంగడాలు (HYV)
3) యంత్ర పరికరాలు 4) నీటిపారుదల

**18.** ప్రపంచ బ్యాంక్ మిషన్ ద్వారా ప్రయివేట్ రంగంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఏర్పాటైంది ఏది?
1) IDBI 2) ICICI 3) IFCI 4) SFC

**19.** పారిశ్రామిక విత్తాన్ని సమకూర్చడంలో అత్యున్నత (Apex) బ్యాంకు ఏది?
1) IDBI 2) RBI 3) ICICI 4) IFCI

**20.** ICICI ని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1948 2) 1949 3) 1954 4) 1955

**21.** IDBI బ్యాంకును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1962 2) 1963 3) 1964 4) 1965

**22.** 2017 ఏప్రిల్ 1 న భారతీయ మహిళా బ్యాంకు (BMB) తో సహా ఎస్‌బీఐలో విలీనమైన బ్యాంకుల సంఖ్య?
1) 5 2) 6 3) 7 4) 8

**23.** 2017 ఏప్రిల్ 1 నాటికి మొత్తం కేంద్ర ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24

**24.** 1956 పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం 'షెడ్యూల్ A' లో చేర్చిన పరిశ్రమల సంఖ్య?
1) 14 2) 15 3) 16 4) 17

**25.** పారిశ్రామిక విత్తాన్ని సమకూర్చడంలో ఏర్పాటైన ప్రథమ బ్యాంకు ఏది?
1) IDBI 2) ICICI 3) IRCI 4) IFCI

**26.** ఆర్టికల్ 280 ప్రకారం ఫైనాన్స్ కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1950 2) 1951 3) 1955 4) 1956

**27.** 14 వ ఆర్థిక సంఘం సూచనలు అమలవుతున్న కాలం?
1) 2015-2020 2) 2010-15
3) 2015-16 4) 2016-17

**28.** కింది అంశాలను జతపరచండి.
A) మొదటి ఆర్థిక సంఘం I) కె.సి. నియోగి
B) 12 వ ఆర్థిక సంఘం II) సి. రంగరాజన్
C) 13 వ ఆర్థిక సంఘం III) విజయ్ ఎల్. కేల్కర్
D) 14 వ ఆర్థిక సంఘం IV) వై.వి. రెడ్డి

| | A | B | C | D |
|---|---|---|---|---|
| 1) | I | II | III | IV |
| 2) | II | I | IV | III |
| 3) | III | IV | I | II |
| 4) | I | IV | II | III |

**29.** 14 వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం జీడీపీలో కోశలోటును 2017-18 నాటికి ఎంతకు తగ్గించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు?
1) 1% 2) 2% 3) 3% 4) 4%

**30.** భూ సంస్కరణల అమల్లో కిందివాటిలో పూర్తి స్థాయిలో అమలు చేసిన సంస్కరణ ఏది?
1) కౌలు సంస్కరణలు
2) మధ్యవర్తుల తొలగింపు
3) భూ గరిష్ఠ పరిమితి
4) కమతాల సమీకరణ

**31.** ప్రభుత్వరంగ సంస్థలను కింది ఏ విభాగంలో ఏర్పాటు చేశారు?
1) కీలక, మౌలిక పరిశ్రమలు
2) వినియోగ వస్తు పరిశ్రమలు
3) సేవారంగ పరిశ్రమలు 4) పైవన్నీ

**32.** భారతదేశంలో పురాతన అతిపెద్ద పరిశ్రమ ఏది?
1) ఇనుము, ఉక్కు పరిశ్రమ 2) జనుము
3) వస్త్ర పరిశ్రమ 4) సిమెంట్



**33.** మొదటి పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?
1) 1946 2) 1947 3) 1948 4) 1950

**34.** 'ఉద్యోగ హామీ పథకం' ప్రారంభించిన మొదటి రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) ఒడిశా
3) పంజాబ్ 4) రాజస్థాన్

**35.** పారిశ్రామికాభివృద్ధిలో ప్రధాన అవరోధాలు...
1) శ్రామిక అశాంతి 2) విద్యుత్ సమస్య
3) మూలధనం కొరత 4) పైవన్నీ

**36.** పారిశ్రామికోత్పత్తి సూచీ (IIP) ప్రస్తుత ప్రాతిపదిక సంవత్సరం?
1) 2004–05 2) 1993–94
3) 2011–12 4) 2009–10

**37.** పారిశ్రామికోత్పత్తి సూచీలో పరిగణనలోకి తీసుకున్న కీలక (basic) పరిశ్రమలెన్ని?
1) 8 2) 9 3) 10 4) 11

**38.** కిందివాటిలో కీలక లేదా మౌలిక పరిశ్రమకు చెందని పరిశ్రమ ఏది?
1) బొగ్గు 2) విద్యుత్
3) సిమెంట్ 4) వస్త్రపరిశ్రమ

**39.** పారిశ్రామికోత్పత్తి సూచీ గణాంకాలను వెలువరించేది ఎవరు?
1) ప్రణాళికా సంఘం 2) ఆర్థికశాఖ
3) కేంద్ర గణాంక సంస్థ 4) ఆర్థిక సంఘం

**40.** కిందివాటిలో భారతదేశంలో ప్రధాన సాగునీటి వనరు ఏది?
1) కాలువలు 2) చెరువులు
3) బావులు 4) నదులు

**41.** మొత్తం పంటల విస్తీర్ణంలో అధిక భాగం ఏ పంటలున్నాయి?
1) నూనె గింజలు 2) ఆహారపంటలు
3) నగదు పంటలు 4) ఉద్యాన పంటలు

**42.** నిరుద్యోగితను గణించడంలో ప్రధాన ప్రాతిపదిక ఏది?
1) Usual Status 2) Person weeks
3) Person days 4) పైవన్నీ

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-4 | 9-2 | 17-3 | 25-4 | 33-3 | 41-2 |
| 2-3 | 10-4 | 18-2 | 26-2 | 34-1 | 42-4. |
| 3-2 | 11-4 | 19-1 | 27-1 | 35-4 | |
| 4-2 | 12-1 | 20-4 | 28-1 | 36-3 | |
| 5-1 | 13-2 | 21-3 | 29-3 | 37-1 | |
| 6-2 | 14-1 | 22-2 | 30-2 | 38-4 | |
| 7-3 | 15-4 | 23-1 | 31-4 | 39-3 | |
| 8-4 | 16-2 | 24-4 | 32-3 | 40-3 | |


రచయిత
- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

## ఉద్యోగాలు Jobs

### మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్

హైదరాబాద్‌లోని మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ ఖాళీల వివరాలు:
★ అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్ (మెటీరియల్స్) - 2
★ డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్ (మెల్ట్ ఆపరేషన్స్) - 1
★ సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్ (మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్) - 1
★ సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్ (మార్కెటింగ్ - డై/ టూల్ స్టాక్) - 1
★ డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) - 2
★ సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) - 3
★ అర్హతలు, వయసు తదితర వివరాల కోసం వెబ్‌సైట్ చూడొచ్చు.
★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
★ చివరి తేది: ***20 జులై***
★ వెబ్‌సైట్: **www.midhani.com**

### జూనియర్ ట్రెయినీలు

రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ - విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్రాంచ్‌లో జూనియర్ ట్రెయినీ పోస్టులను భర్తీ చేయనుంది.

★ ఖాళీలు: జూనియర్ ట్రెయినీ - 19
★ అర్హత: ఎస్సెస్సీ లేదా తత్సమాన అర్హతతోపాటు 60 శాతం మార్కులతో ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్/ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ (మెకానిక్స్)లో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి లేదా ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
★ వయసు: 1 జులై 2017 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీ/ ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు వయో పరిమితిలో సడలింపు వర్తిస్తుంది.
★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.
★ దరఖాస్తు: 17 జులై నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం.
★ చివరి తేది: **31 జులై**
★ వెబ్‌సైట్: **www.vizagsteel.com**

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net